# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి


### ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

ఉమ్మడిగా సాగు చేసిన పంటను సరైన ధరకు అమ్ముకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ రైతులతో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు.



వివరాలు 02లో

నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 06 జనవరి 2025 | పేజీలు 8



# బొమ్మవరం భూములను బొక్కేస్తున్నారు !

- నేతలే కీలక సూత్రధారులు !
- ఉదాసీనంగా రెవెన్యూ అధికారులు

**ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. కబ్జా చేస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ, చెరువు కుంట, పోరంబోకు ఒకటేమిటి అనాధీన స్థలం కనిపిస్తే పాగా వేస్తున్నారు. అడిగేవారు లేరనో.. అధికారుల అండదండలు, రాజకీయ పలుకుబడి ఉన్నాయన్న ధీమానో.. ఆక్రమణలకు పాల్పడుతూ, కబ్జాదారులు తమ అడ్డాగా మార్చుకుంటున్న వైనమిది.**

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :**

అనంతసాగరం మండలంలో ఎక్కడా లేనివిధంగా దశాబ్దాలుగా బొమ్మవరం పంచాయతీలో ప్రభుత్వ భూముల ఆక్రమణల దందా యధేచ్ఛగా సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ కీలక నాయకులు అన్ని రకాల భూములను తమ కబంధ హస్తాల్లో బిగించేశారన్న విమర్శలు వినవస్తున్నాయి. అది మేత పోరంబోక.. లేక కుంట పోరంబోక.. ఏదేమైనా కాదేది కబ్జాకు అనర్హం అనే చందంగా వ్యవహరించారన్న తీవ్ర ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గత ఏడాది డిసెంబర్ 25వ తేదీన బొమ్మవరం గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. 582 సర్వేనెంబర్లో 10.50 ఎకరాల కుంట పోరంబోకును కొందరు ఆక్రమించారని కంచె వేసి ఇక తమదే అన్నట్లు వ్యవహరిస్తున్నారని -మిగతా 2లో

# మినీ స్టేడియంకు మహర్దశ

### క్రీడాకారులకు సహకారం అందిస్తా.. ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణం మినీ స్టేడియంలో కావలి స్పోర్ట్స్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జలదంకి మండలం కావలి నియోజకవర్గం క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై ఈ టోర్నమెంట్లను ప్రారంభించారు. అనంతరం టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఘనంగా ఆయనకి స్వాగతం పలికి సత్కరించారు. సరదాగా కాసేపు క్రీడాకాలతో క్రికెట్‌ను ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. టాస్ వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరలో మినీ స్టేడియంకు మహర్దశ వస్తుందని శాప్ అధికారులు రావడం జరిగిందని, స్టేడియంకు అవసరమైన పనుల కోసం డీపీఆర్‌లు తయారు చేయడం జరిగిందని తెలిపారు. స్టేడియంను చదును చేయడానికి అవసరమైన మట్టి తోలకాలను సంబంధించిన ఖర్చులు తానే భరిస్తానని తెలిపారు. వాకర్స్‌కు ఇబ్బందులు -మిగతా 2లో

# మరుగుదొడ్లు లేక..

### ప్రభుత్వ సిబ్బంది.. ఇబ్బంది

### కరుణించని ప్రభుత్వ ఉన్నతాధికారులు

**నిత్యం అందరి సమస్యలు గురించి ఆలోచించే ప్రభుత్వ సిబ్బంది..తమ ఇబ్బందులు గురించి ఎవరికి చెప్పుకోవాలి ? వినేదేవరు ? అని ఆలోచిస్తున్నారు. వివరాల్లోకి వెళ్ళితే..**

**కావలి, మేజర్‌న్యూస్ :**



కావలి పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలైన రెవెన్యూ డివిజనల్ ఆఫీస్, మండల రెవెన్యూ ఆఫీస్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రామీణ పోలీస్ స్టేషన్‌లు ఒకే ప్రాంత సముదాయాల్లో ఈ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. కావలి నియోజకవర్గానికి ఎంతో మంది ఎమ్మెల్యేలను ప్రజలు ఎన్నుకున్నారు. వస్తున్నారు.. పోతున్నారు. అంతేకాకుండా అధికారులైన ఆర్డీవోలు, తహసిల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు వస్తున్నారు.. పోతున్నారు. కానీ ఈ కార్యాలయాలకు వచ్చే మహిళలు, ప్రజలు -మిగతా 2లో

# భాష ఆగిపోతే.. శ్వాస ఆగిపోయినట్లే !

- ఉద్ఘాటించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- రెండో రోజు ఘనంగా ప్రపంచ తెలుగు సమాఖ్య మహా సభలు
- వెంకయ్య నాయుడుని సత్కరించిన ఎంపీ వేమిరెడ్డి
- మన మాతృభాషను మనం కాకుంటే ఇంకెవరు మాట్లాడతారు
- మన భవిష్యత్తు తరాలకు భాషా సంప్రదాయాలు అందించాలి
- ఇంగ్లీషు వ్యామోహాన్ని వదిలేయాలి.. తెలుగును బతికించుకోవాలి






**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

మన భాష ఆగిపోతే.. శ్వాస ఆగిపోయినట్లేనని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉద్ఘాటించారు. మన భాషను మనం కాకపోతే ఇంకెవరు మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ప్రపంచ తెలుగు సమాఖ్య సమావేశాల 2వ రోజు ఉదయం ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా సభా ప్రాంగణానికి చేరుకున్న వెంకయ్య నాయుడుకి సమాఖ్య అధ్యక్ష ఉపాధ్యక్షులు ఇందిరా దత్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం వేదికపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ప్రత్యేకంగా ఆకర్షించాయి. అనంతరం యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ స్వాగతోపన్యాసం అందించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఈ ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ -మిగతా 2లో

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఉమ్మడిగా సాగు చేసిన పంటను సరైన ధరకు అమ్ముకునేందుకు ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ రైతులతో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామంలో ఇందిరా జలప్రభ ద్వారా సాగు చేసిన సీజేఎఫ్ఎస్ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఎస్సి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. దాదాపు 13 ఏళ్ల క్రితం బీడుగా ఉన్న 240 ఎకరాల పొలాలు నేడు మామిడి, సపోట, నేరేడు తదితర పంటలతో కళకళలాడు తున్న వైనం.. ఆయా రైతుల విజయగాథను నేరుగా వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నామని రైతులు తెలి పారు. అయితే పండించిన పంటను సరైన ధరకు అమ్ముకోగలిగితేనే వారి కష్టార్జితానికి విలువ దక్కుతుందని తెలిపారు. వ్యాపారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం అందజేస్తున్న వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచిం చారు. అనంతరం వారి సొంత ఇంటి గురించి, ఆర్థిక స్థితిగతుల గురించి విచారించారు. ఈ సందర్భంగా వారి పర్యటనకు గుర్తుగా నేరేడు మొక్కను నాటారు. ఈ పర్యటనలో ఆత్మకూరు ఆర్డీఓ పావని, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డీడీ శోభారాణి, ఏఎస్ పేట ఎంపీడీవో ప్రసన్నకుమారి ఉపాధి హామీ పథకం ఏపీడి శంకరనారాయణ, ఏపీఎం సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీని ప్రారంభం



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలోని స్థానిక పెద్ద పావని రోడ్‌లో ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ కళాశాలలో ఆదివారం కావలి జోన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ ముఖ్యఅతిథిగా పాల్గొని మొదటిగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం టోర్నీ ప్రారంభించి మాట్లాడుతూ.. యువతకు క్రీడలనేవి చాలా ముఖ్యమని, యువత ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అలాగే గెలుపు, ఓటములు సహజమని ప్రతిదీ కూడా లైట్‌గా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. అలాగే యూనివర్సిటీకి మంచి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ టోర్నమెంట్లో మొదటిగా శ్రీసాయి కళాశాల జట్టు, శ్రీచైతన్య కళాశాల జట్లు తలపడ్డగా శ్రీచైతన్య కళాశాల జట్టు విజయం సాధించిందన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి జట్టు, శ్రీచైతన్య కళాశాల జట్లు తెలపడగా విక్రమ సింహపురి కళాశాల కావలి జట్టు విజయం సాధించింది. కార్యక్రమంలో టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మణికంఠ, పీడీలు శ్రీనివాసులు, తిరుపాలు, బ్రహ్మయ్య, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# బొమ్మవరం భూములను బొక్కేస్తున్నారు

*(మొదటి పేజీ తరువాయి)*

టీడీపీ నాయకులు తహసిల్దార్ సుభాషినికి వినతిపత్రం సమర్పించారు. స్పందించిన తహసిల్దార్ క్షేత్రస్థాయి పరిశీలనను చేసి ఆక్రమణలపై ఇద్దరికీ నోటీసులు ఇవ్వడం జరిగింది. వెంటనే వేసిన కంచెను తొలగించాలని ఆదేశాలిచ్చినా.. సదరు ఆక్రమణదారులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. రెవెన్యూ అధికారులకు సైతం ఆపై తదుపరి కార్యాచరణ చేపట్టలేదు. అయితే ఈ విషయంలో ఆక్రమణదారులకు వైసీపీ నాయకుల అండదండలు ఉన్నాయన్న అభిప్రాయం నేపథ్యంలో అధికారులు మిన్నకుండిపోయారని విమర్శలు వినవస్తున్నాయి. ఓ మిలటరీ వ్యక్తికి చెందిన భూమిని కొందరు కబ్జా చేశారని ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన అధికారులు ఎటువంటి పరిశీలనలు చేపట్టకుండా ఏకపక్షంగా ప్రభుత్వ భూమి అంటూ బోర్డు పెట్టడం, రెవెన్యూ వ్యవస్థ పారదర్శకతకు పరాకాష్ట అని సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతుంది. మరి నిజంగా కుంట పోరంబోకును ఆక్రమించిన వారి విషయంలో చర్యలు ఉండవా.. అనే వాదనలు వినవస్తున్నాయి. అలాగే పంచాయతీలోని గోగులపల్లి గ్రామంలో గల శ్రీహరిస్వామి ఆలయ భూమి ఆక్రమించారన్న ఫిర్యాదు ఉంది. సర్వేనెంబర్ 80లోని 1.06 భూమిని స్థానిక వ్యక్తి పేరుపై మార్చడం జరిగిందని, ఆ విషయంలో వాలంటీర్ కీలక భూమిక పోషించాలని మండల దేవాదాయ భూముల ఇంచార్జ్ సుధాకర్ గత డిసెంబర్ 27న గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ సుభాషినికి ఫిర్యాదు ఇచ్చాడు.



గత ప్రభుత్వ హయాంలో 70 ఎకరాలకు సంబంధించి అసైన్ మెంట్ భూముల కేటాయింపుల్లోనూ పేదవారికి కాదని నిబంధనలకు తూట్లు పొడుస్తూ.. ఉన్నత వర్గానికి చెందిన వారికే లబ్ధి చేకూరేలా అప్పటి ఓ రెవెన్యూ అధికారి వ్యవహరించిన తీరుపై చర్చ నేటికీ సాగుతోంది. చెరువుల ఆక్రమణలు సైతం జోరుగా సాగాయి. రెవెన్యూ అధికారులు అనేక రకాల కబ్జాలు, ఆక్రమణలు జరిగినా.. కేవలం కొన్నిచోట్ల మాత్రమే ప్రభుత్వ స్థలం అంటూ బోర్డులు ఏర్పాటు చేసి భారీ భూ కుంభకోణాలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు బాహాటంగానే వినవస్తున్నాయి. ఇలా ఒకటి కాదు, అనేక భూ కబ్జాలు బొమ్మవరం పంచాయతీలో చోటు చేసుకున్నాయని తీవ్ర ఆరోపణలు హల్చల్ చేస్తున్నాయి. పది ఎకరాల ఆక్రమణ దారులపై చర్యలు తీసుకున్నారా.. అని తహసిల్దార్ సుభాషిని అడగగా.. ఇంకా 15 రోజులు సమయం ఉందని, ఈ విషయంపై తనను ప్రశ్నించడం ఏమని అధికారిని జవాబు ఇచ్చారు.

## మరుగుదొడ్లు లేక..
# ప్రభుత్వ సిబ్బంది.. ఇబ్బంది

*(మొదటి పేజీ తరువాయి)*

నిత్యం వందల సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ మహిళలకు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ ప్రభుత్వ కార్యాలయంలో కనీసం వసతులైన మరుగుదొడ్లు, తాగునీరు లేకపోవడం విడ్డూరం. ఇటు అధికారులు పట్టించుకోవట్లేదు.. అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదు. స్వచ్ఛంద సేవా సంస్థలైతే మేము ఆ సేవ చేశాం.. ఈ సేవ చేశాం.. అని పేపర్‌లో ఫోటోలకు ఫోజులిస్తారు కానీ, అసలు ప్రజలకు ఏది అవసరమో.. అది మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ సమస్య కావలి పట్టణంలో ప్రతి సెంటర్‌లలో చర్చించుకోవడం, ఈ విషయాన్ని ప్రజలు, ప్రజా సంఘాలు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం.. అని కార్యాలయాలకు వచ్చిన మహిళలు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. కావలి మండల రెవెన్యూ ఆఫీసర్‌గా ఛార్జి తీసుకున్న శ్రావణ్ కుమార్ ప్రభుత్వ కార్యాలయమైన తహసిల్దార్ కార్యాలయంలోని పరిస్థితులను గమనించి సమయస్ఫూర్తితో అక్కడ మంచినీటిని ఏర్పాటు చేసి బావి దగ్గర చెట్లను నాటడంతోపాటు అక్కడ ప్రదేశాన్ని సుందరంగా తీర్చిదిద్దడం, అలాగే వర్షాకాలంలో వర్షం పడితే మండల రెవెన్యూ కార్యాలయానికి గొడుగు పట్టాల్సిందే.. అనే రీతిలో ఉంది. కార్యాలయం పైకప్పుకి ప్లాస్టిక్ కవర్ కప్పించడంతో సిబ్బంది కొంత ఊపిరి పీల్చుకుని హర్షం వ్యక్తం చేశారు. నిత్యం వందలాది మంది ప్రజలు తమ సమస్యలపై, అవసరాలపై ఈ కార్యాలయాలకు వస్తుంటారు. కానీ మౌలిక వసతులు మాత్రం పట్టించుకున్న నాధులే కరువయ్యారన్న వమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయాలకు వచ్చే మహిళలకు, ప్రజలకు ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## మినీ స్టేడియంకు మహర్దశ

*(మొదటి పేజీ తరువాయి)*

తెలపకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని తెలి పారు. ఎక్కడ చెమట చిందుతుందో అక్కడ విజయం దరి చేరుతుందని తెలిపారు. కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, పోట్లూరు శ్రీనివాసులు, మదన్మోహన్ రెడ్డి సిద్దు, బుల్లా శ్రీధర్‌రెడ్డి, దేవరకొండ శీను విక్రమ్ రెడ్డి, మొగిలి కల్లయ్య, కుందుర్తి కిరణ్, రఫీ, దామా మాల్యాద్రి, తెలుగుదేశం నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాష ఆగిపోతే.. శ్వాస ఆగిపోయినట్లే !

*(మొదటి పేజీ తరువాయి)*




ద్వైవార్షిక అంతర్జాతీయ మహాసభలకు విచ్చేసి అందరినీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భాషను కాపాడుకునేందుకు సమాఖ్య చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అందుకు ప్రతి ఒక్కరినీ పేరుపేరునా అభినందిస్తున్నామని చెప్పారు. భాషా సంస్కృతిని భవిష్యత్తు తరాలకు ఒక సంపదగా అందించాలని ఆయన కోరారు. మన భాషను మనం కాపాడుకోకుంటే ఇంకెవరు కాపా డుతారని, మన భాషను మనం మాట్లాడకుంటే ఇంకెవరు మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. తెలుగును ప్రాథమిక విద్యలో తప్పనిసరి చేయాల్సిన ఆవస్యకతను ఆయన వివరించారు. దేశంలో ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన వారు.. మన తెలుగులో ప్రాథమిక విద్యను అభ్యసించిన వారేనని ఆయన స్పష్టం చేశారు. పరిపాలనా భాషగా మాతృభాషను ఉపయోగిస్తేనే ప్రజలకు చేరుతుందన్నారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. మానసిక చైతన్యానికి, విజ్ఞాన వినోదాలకు, ఆనందోత్సాహాలకు మాతృభాష కీలకమని, మన మాతృబాషను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రస్తావిం చారు. తెలుగు భాషకు ఉన్న చరిత్ర చాలా గొప్పదని వివరించారు. వచ్చీ రానీ ఇంగ్లీష్‌లో మాట్లాడేకంటే.. స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటం ఉత్తమమని పేర్కొన్నారు. ఇంగ్లీషు వ్యామోహంతో మాతృభాషను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు, అభివృద్ధి ఉందని ఆయన స్పష్టం చేశారు. మాతృభాష అంటే మాట్లాడుకునే నాలుగు మాటలే కాదని, మన సంస్కృతి అని ఉద్ఘాటించారు. అన్ని రంగాల్లోనూ తెలుగు వినియోగం పెరగాలన్నారు. నమస్కారమే మన సంస్కారం అని, మన మధురమైన భాషలోనే మన జీవనం సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పలువురు కళాకారులను ఆయన సత్కరించి జ్ఞాపికను అందించారు.

# అగ్నికులక్షత్రియ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కామాటి వీధిలోని శ్రీకృష్ణ మందిరంలో ఆదివారం అగ్నికులక్షత్రియ సంఘం నూతన సంవత్సర 2025 క్యాలెండరును ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు చమండి రాము మాట్లాడుతూ.. తమ కులస్తుల చే నిర్మించబడిన దేవస్థానం ట్రస్టు బోర్డులలో తమ కులస్తుల వారినే నియమించాలని, దేవస్థానంలో ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేపట్టాలని కోరారు. ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ మాట్లాడుతూ.. అగ్నికుల క్షత్రియ కులం పేరిట జరుగుతున్న బీసీ రిజర్వేషన్ దోపిడిని సమూలంగా రూపుమాపాలని కోరారు. అగ్నికుల క్షత్రియ, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్లకు నిధులు ఇచ్చి వారి అభివృద్ధికి ఆదుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కులసంఘంలోని ప్రముఖులు పాల్గొన్నారని ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్ తెలిపారు.

# హైందవ శంఖారావంకు తరలి వెళ్లిన నెల్లూరు ప్రజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ పరిరక్షణ ఆలయ పరిరక్షణ కోసం విజయవాడలో హైందవ శంఖారావం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు రెండు తెలుగు రాష్ట్రంలో నుంచి పెద్ద ఎత్తున లక్షల్లో ప్రజలు,హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక సేవా సంఘాల ప్రతినిధులు పీఠాధిపతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు నెల్లూరు నుంచి భారీగా తరలి వెళ్లిన ప్రజలు. గత ఐదేళ్లలో హైందవ ధర్మంపై విపరీతముగా దాడి జరిగినదని, గత ప్రభుత్వం తీరు వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి అని, రాష్ట్రంలో మతమార్పిడులు ఎక్కువ జరుగుతున్నాయని, అందరినీ ఒక దాటి పైకి తీసుకొచ్చి ఆలయాల స్వయం ప్రతిపత్తి హిందూ ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని వక్తలు తెలిపినారు.

# వైసీపీ నెల్లూరు రూరల్ నాయకులకు జిల్లాస్థాయి పదవులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నెల్లూరు జిల్లా పార్టీ కమిటీలో నూతనంగా నియమితులైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా లేబూరు పరమేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధిగా రావు శ్రీనివాస్ రావు, జిల్లా ఆర్గనైజేషనర్లు సెక్రెటరీగా షేక్ సత్తార్, జిల్లా యాక్టివిస్టు సెక్రెటరీగా బద్దేపూడి వెంకటరావు, చండి సురేష్ యాదవ్ నియమించారు. అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గం చింతా రెడ్డిపాలెంలో ఆనం నివాసం నందు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం సమన్వకర్త ఆనం విజయకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆనం విజయకుమార్ రెడ్డి నూతనంగా నియమితులైన వారందరికీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌కు ఆత్మీయ సత్కారం





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్‌కి ఆదివారం ఆత్మీయ సన్మాన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యే సీవీ శేషా రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో అబ్దుల్ అజీజ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని భగవంతుడి మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర మాట్లాడుతూ.. ఒకమంచి నాయకత్వం ఉన్న నియోజకవర్గం నెల్లూరు రూరల్ నియోజకవర్గం. నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలను కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒక ఛాలెంజ్‌గా తీసుకొని 35వేల భారీ మెజారిటీతో గెలిచార న్నారు. వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తాను మేయర్ కావడానికి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గల్ కృషి చాలా ఉందన్నారు. ఒకే నియోజకవర్గంలో నుంచి వరుసగా మూడుసార్లు గెలవడం ఆశామాషి వ్యవహారం కాదన్నారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సోదరులు అబ్దుల్ అజీజ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు కోడూరు కమలాకర్ రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ సాబీర్ ఖాన్, జలదంకి సుధాకర్, చక్రవర్ధన్ రెడ్డి మదన్‌కుమార్ రెడ్డి పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణకేంద్రంలో భీమ హనుమంతరావు వర్ధంతి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ఆదివారం భీమ్ హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఆదరణ కేంద్రంలో అనాథలకు భోజనం బట్టలు నిత్యావసర వస్థువులు హనుమంతరావు కుమారుడు శివకుమార్ కోడలు వనజ అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణకేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ హనుమంతరావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబసభ్యులు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేసినందుకు దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయితేజ వనిత సుమంత్ మానస తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో స్థానిక ముసునూరు టీడీపీ కార్యాలయంలో ఆదివారం గౌడ సంగంకు సంబంధించిన క్యాలెండర్ను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ గౌడ సంఘ అధ్యక్షులు పెనుగొండ గౌడు కావలి డివిజన్ సంఘ ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య గౌడ్, ఉప్పల శ్రీనివాసులు గౌడ్ అలాగే కావలి రూరల్ పట్టణ గౌడ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం మాలేపాటి వంశాభిమాని షేక్ పైరోజ్ వివాహం ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో జరిగింది. వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బారాయుడు వివాహానికి హాజరై వరుడు షేక్ పైరోజ్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వారి మిత్రులు మాలేపాటితో ఉన్నారు.

## తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మహిళల సమస్యలపై తక్షణం స్పందించే తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ఆదివారం మధ్యాహ్నం నెల్లూరు నగరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె తన స్నేహితురాలు మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ నివాసానికి విచ్చేశారు. మాజీ మేయర్ భానుశ్రీ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు పలు అంశాలను మాట్లాడుకున్నారు. భాను శ్రీ కుటుంబ సభ్యులను ఆమె పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా భానుశ్రీ మాట్లాడుతూ.. తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవికి నేరెళ్ల శారద వన్నె తీసుకొని వచ్చారని మాజీ మేయర్ మండలం భాను శ్రీ పేర్కొన్నారు. తన స్నేహితురాలు కావడం గమనార్హమన్నారు.



# పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పవర్ యూత్ స్వచ్ఛంధ సేవ సొసైటీ 5వ వార్షికోత్సవ వేడుకల లో భాగంగా రక్తదాన శిబిరం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని దర్గామిట్ట ప్రగతి నగర్ మెయిన్ రోడ్డు వద్ద మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 70 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు నగర డీఎస్పీ డి.శ్రీనివాస రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సొసైటీ సేవా కార్యక్రమాలు బాగా చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాలని ఆకాంక్షించారు. అదే విధముగా వేమిరెడ్డి వినోద్‌రెడ్డి విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కో కన్వీనర్ అజయ్ బాబు పాల్గొన్నారు. పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు మాట్లాడుతూ.. స్వచ్ఛందంగా సేవ చేయాలని ఆలోచనతో ఈ సంస్థను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. మా సంస్థ ద్వారా గడిచిన నాలుగు సంవత్సరాలనుండి వస్త్ర దానం, అన్నదానం, రక్తదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు మా సంస్థ 5వ వార్షికోత్సవం జరుపుకుంటున్న అందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మా సంస్థకు సహాయ సహకారాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ముని వెంకట సూర్య, ఉపాధ్యక్షులు కాళహస్తి సుధాకర్, ట్రెజరర్ కమల్‌నాథ్, సెక్రటరీ ప్రకాశ్, సభ్యులు ధనలక్ష్మి, శ్రీకాంత్, తేజ, సాయి, బాలాజీ, అఖిల, ప్రేమ్ సాయి, ప్రశాంత్, అశ్రాఫ్‌లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరు మండలం అన్నా రెడ్డిపాలెం గ్రామంలో గిరిజన కాలనీలో కరెంట్ షాక్ సర్క్యూట్‌తో దగ్ధమైన గుడిసెల బాధితులైన ఆడిపూడి శైలజ, గడ్డం బ్రహ్మయ్య కుటుంబాలకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేసింది. గుడిసెలు కాలిపోయిన విషయాన్ని స్థానిక టిడిపి నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వారికి ఆర్థిక సహాయం చేసినట్లు స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. ఈ మొత్తాన్ని మండల టిడిపి ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి ద్వారా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో..

బాధిత కుటుంబాలకు గిరిజన గురుకుల, ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే బాధ్యత కుటుంబాలకు పక్కా ఇల్లు మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ రాష్ట్ర అధ్యక్షులు డిఎల్ శేఖర్, ఆంధ్ర ప్రదేశ్ గిరిజనుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చౌటూరు శీనయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఏలూరు బుచ్చయ్య, జిల్లా కమిటీ సభ్యులు నందిగం సాయి, పంతగిరి వెంకటేశ్వర్లు, మాణికల సుబ్రహ్మణ్యం, మహిళా నాయకురాలు మాలికల అనూష, ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి నాటికి..

# గ్రామీణ రహదారులకు సరికొత్త సొబగులు

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులు, ఎంపీడీవోలతో ప్రత్యేకంగా మంత్రి సమావేశమై మాట్లాడారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మొదటి విడతగా 199 సిమెంట్ రోడ్లను రూ.10.34 కోట్లతో మంజూరు చేసి ఇప్పటి వరకు 143 రహదారులను పూర్తిస్థాయిలో నిర్మించగా, మిగిలిన రహదారి నిర్మాణాలను కూడా త్వరగా పూర్తిచేసి సంక్రాంతి పండుగ అనంతరం ప్రారంభోత్సవాలు చేసి పల్లెల్లో రహదారులను అందంగా ముస్తాబు చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రూ.10.20 కోట్లతో నూతనంగా మరిన్ని సిమెంట్ రోడ్లను మంజూరు చేశామని, ప్రత్యేక కార్యాచరణతో సిమెంట్ రోడ్లను వేగంగా పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని 10 సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు రూ.2.66 కోట్లతో పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులతో పునర్నిర్మాణం చేపట్టి దళిత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖా మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో అభివృద్ధి పనులను పెద్దఎత్తున చేపడుతున్నామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పిఆర్ ఇంజనీర్లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## అబ్దుల్ మస్తాన్ పరామర్శించిన ఎమ్మెల్సీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యానికి గురైన 42వ డివిజన్ వైసిపి నాయకులు అబ్దుల్ మస్తాన్‌ను ఆదివారం నెల్లూరులోని వారి నివాసానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మస్తాన్ ఆరోగ్య పరిస్థితి గురించి చంద్రశేఖర్ రెడ్డిఅడిగి తెలుసుకున్నారు. అబ్దుల్ మస్తాన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేనీ, వైసీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు సిద్ధిక్, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నాగార్జున, వైసిపి జిల్లా పార్టీ కార్యదర్శి జహీద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవారెడ్డి మృతి పట్ల మాజీ మంత్రి సంతాపం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దేవారెడ్డి సదానంద రెడ్డి(80) ఆదివారం స్థానికంగా మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలల వేసి ఘన నివాళులర్పించారు. అదేవిధంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దేవారెడ్డి సిపిఎం పార్టీలో బాగా పనిచేసారని మాజీమంత్రి అన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు శివప్రసాద్, సురేష్, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాష, కుమార్తె వివాహానికి హాజరైన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఆదివారం నెల్లూరులోని కెజికె కళ్యాణమండపంలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరూలను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆత్మకూరు నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## మాజీమంత్రిని కలిసిన కిలివేటి



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా ఆదివారం భేటీ అయ్యి సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరి ఆవిష్కరణ కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ సంఘం, ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంకు జిల్లాలో పని చేయుచున్న అన్ని ప్రభుత్వ శాఖలకు చెందినా టైపిస్టులు, స్టెనోగ్రాఫర్స్ అందరు హాజరై, క్యాలెండర్‌ను, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు కె.వి.రమణయ్య అధ్యక్షత వహించారు అనంతరం వారు మాట్లాడుతూ.. సంఘం యొక్క విలువలను ప్రస్తావిస్తూ, సభ్యులు అందరు సమిష్టిగా పని చేసి సంఘం అభివృద్ధిని మరింత పటిష్ఠం చేయాలని తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను రాష్ట్ర నాయకత్వంతో చర్చించి పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యఅతిధిగా రాష్ట్ర టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ సంఘం ఆర్గనైజిగ్ సెక్రటరీ ఎస్ఎస్‌కే శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సురేంద్రబాబు, ఉపాధ్య క్షులు సి.రామకృష్ణ, కే.సునీల్ కుమార్ రెడ్డి, కోశాధికారి పి.ప్రమీల, ఆర్గనైజిగ్ సెక్రటరీ ఎస్.కార్తీక్, అడిషల్ సెక్రటరీ ఎస్.కరుణాకర్, ఆర్‌పివి సత్య నాగసాయి, లేడి రెప్రజెటివ్ ఎస్.అరుణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె.సౌఖ్య, ఎస్.ప్రియాంక, ఎస్.అన్వేష్, వి.సూర్య నారాయణమూర్తి, ఎం.పవన్‌కుమార్, జై.కోటేశ్వరరావు, బి.సురేష్ బాబు, కెవి నారాయణ అలాగే జిల్లా యందు పనిచేయుచున్న టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ సిబ్బంది, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నేదురుమల్లికి పలువురు శుభాకాంక్షలు



## నేదురుమల్లి కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తాం

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి, సైదాపురం, మండలంలోని పలువురు ప్రముఖులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వాకాడులోని ఆయన స్వగృహంలో ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి రాకతో వాకాడులోని నేదురుమల్లి నివాసంలో సందడి వాతావరణం నెలకొంది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేస్తూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని, 2027లో జెమిలి ఎన్నికలు వస్తాయన్న వార్తలను బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆ ప్రక్రియ మొదలుపెట్టిన నేపథ్యంలో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేసి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా శ్రమించాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వ నాయకులు పెడుతున్న తప్పుడు కేసులకు న్యాయస్థానాల ద్వారా ధీటుగా సమాధానమిస్తామని ఎవరు కూడా అధర్య పడవద్దని కార్యకర్తలకు అండగా నిలుస్తామని కాలం ఒకేలా ఉండదని తమకు అవకాశం వస్తుందని తెలుపుతూ కూటమి నాయకులు తప్పుడు కేసులు పెట్టే కార్యక్రమంలో మునిగిపోయిందని ప్రజల సమస్యలు గాలిలోనికి వదిలేసి డెడ్ బుక్ పాలన చేస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేక ప్రజలను ఏదో ఒక విషయంలో వాగ్దానం ఇచ్చిన పథకాలను ప్రజల ఆలోచనలను డైవర్ట్ చేస్తున్నారని ఇకనైనా రెడ్ బుక్ పాలన పక్కనపెట్టి ప్రజల సమస్యలు పరిష్కరించాలని వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. పై కార్యక్రమంలో సైదాపురం మండల నాయకులు అనంత మడుగు గిద్దలూరు గులించర్ల చాగణం చీకవోలు మర్లపూడి పలు ప్రాంతాల నుండి మండల నాయకులు సైదాపురం మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్, రామ్ గోపాల్ రెడ్డి షేక్ మంజూర్ కొండాపు మోహన్ రావు బొలిగర్ల శివకుమార్ మల్లారపు ప్రవీణ్ ఇతరులు వెంకటగిరి వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి మహాకుంభాభిషేకం



**ఇందుకురుపేట, మేజర్‌న్యూస్ :** 12 సంవత్సరాలకు ఒక్కసారి శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి జరిపే మహా కుంభాభిషేకం కోసం గ్రామ పెద్దలు ఆదివారం కూటమి నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డితో సమావేశమయ్యారు. అనంతరం గ్రామ పెద్దలు సూచనల మేరకు మహా కుంభాభిషేకం వివరాలు, కార్య నిర్వహణ, ముఖ్య ఘట్టాలపై కాసేపు చర్చించారు. అనంతరం దువ్వూరు కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నెల్లూరులో అందుబాటులో లేనందున, శ్రీ చాముండేశ్వరి అమ్మవారి మహా కుంభాభిషేకం వివరాలు వెల్లడించి, మరోసారి సమావేశం నిర్వహిస్తామని, అలాగే మహా కుంభాభిషేకం శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి ఘనంగా నిర్వహించాలని కోరారు. అలాగే కోడూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎటువంటి లోటుపాట్లు లేకుండా గంగపట్టణంలో వెలసి ఉన్న శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి మహా కుంభాభిషేకం నిర్వహించాలని కోరారు. మరోసారి ఈ విషయమై కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కలిసి సమావేశం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండూరు సుధాకర్ రెడ్డి, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి తాతా శ్రీనివాసరావు, వెంకటరమణారెడ్డి, దుగ్గా శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బొద్దుకూరు సుధీర్, మారుబోయిన జనార్ధన్ గౌడ్, సూర్యనారాయణ గోపి దుర్గా స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీపతి రాము ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

### ఈ శిబిరానికి హాజరైన జనసేన నేత నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ధనలక్ష్మీపురం ప్రాంతంలోని విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీపతి రాము ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం జరిగింది, శ్రీపతి రాము ఆహ్వానం మేరకు నూనె మల్లికార్జున యాదవ్ మెగా రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, గునుకుల కిషోర్, సుందరరామి రెడ్డి,పావుజేని చంద్రశేఖర్ రెడ్డి, కారంపూడి కృష్ణారెడ్డి, గుర్రం కిషోర్, మేకల ప్రసాద్ యాదవ్, పవన్ యాదవ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్ పెనేటి, సురేష్ బాబు, కోర్ట్ వెంకటేశ్వర్లు, ఎస్కె ఖరీం, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మున్సిపల్ వార్డు ఎనిమిదో వడ్డు చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యులు షేక్ షాలు వాజ్ శనివారం రాత్రి మృతి చెందింది విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదివారం వారి గృహానికి చేరుకొని షాలువాజ్ భౌతిక్యానికి నివాళులర్పించారు. అనంతరం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వాళ్ళ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని సభ్యులకు భరోసా కల్పించారు.

## కాకాణి, మేకపాటిలను కలిసిన డాక్టర్ చిల్లూరు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని, మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు వైసీపీ నాయకులు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు జేసీఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమితులైన విషయం విధితమే. దాంతో ఆయన కాకాణి, మేకపాటిలను కలిశారు. ఈ కార్యక్రమంలో అల్లారెడ్డీ ఆనంద్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ ప్రణీత్, నోటి వినయ్ కుమార్ రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, పలువురు ఆత్మకూరు పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జై భీమ్ యూత్ చే క్యాలెండర్లు పంపిణీ




**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం, చలమంగళం గ్రామంలో గోనుమాకులపల్లి జై భీమ్ యూత్ ఫౌండేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు జి శంకర్ బృందం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్స్ ఇంటింటికి అందించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు జల్లి అమరనారాయణ, బాబు, నాగరాజు, కన్నయ్య, రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగులోనూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల హర్షం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉత్తర్వులను ఆంగ్లంతో పాటు తెలుగులోనూ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. అదేవిధంగా తెలుగు మాధ్యమంలో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పించడం, అన్ని యాజమాన్య పాఠశాలల్లోనూ పాఠశాల స్థాయిలో మాతృభాషా మాధ్యమంలోనే బోధన జరిగేలా చర్యలు తీసుకోవడం లాంటి చర్యలతో తెలుగు భాషకు మరింత వెలుగులు తీసుకురావాలని కోరారు.

## బాలాజీకి బహుజన సామాజిక రచయిత పురస్కారం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గిరిజన జీవితం లోని వ్యథలను కథలుగా మలచిన కథకుడు పలమనేరు బాలాజీ అని, తెలుగు సాహిత్య రంగంలో ఏకలవ్యకాలని కథల పుస్తకం ద్వారా ఎరుకల జీవితంలోని ఉద్వేగాలను సాహిత్య ప్రపంచానికి బాలాజీ తెలియజేశారని ఎస్వీ యూనివర్సిటీ ఓ.ఆర్.ఐ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.సి. వెంకటేశ్వర్లు అన్నారు. పలమనేరు బాలాజీ కి బహుజన సామాజిక రచయిత పురస్కారం బీసీ సంఘర్షణ సమితి వారు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రచయిత పలమనేరు బాలాజీకి బహుజన సామాజిక రచయిత పురస్కారాన్ని అందించారు.బిసి సంఘర్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు అక్కినపల్లి లక్ష్మయ్య,సాకం ప్రభాకర్,తుడా ఉప కార్యదర్శి డాక్టర్ జి. వెంకటనారాయణ ,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. భాస్కర్ యాదవ్, ఎస్వీయూ అధ్యక్షులు కే.తిరుమలేశు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు పంపిణీ



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్త కాల్వ గ్రామం కృషి బాడ్మింటన్ అకాడమిలో నెహ్రూ యువకేంద్ర యువనేస్తం అసోసియేషన్ కలిసి సంయుక్తంగా బాడ్మింటన్. వాలీబాల్ పోటీలు యువనేస్తం అసోసియేషన్ కార్యదర్శి జస్వంత్ యువనేస్తం ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ లు నిర్వహించడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మదురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ యువకేంద్ర నిర్వహిస్తున్న బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా యువనేస్తం అసోసియేషన్ బాడ్మింటన్ వాలి బాల్ పోటీలు పాపానాయుడుపేట కొత్త కాల్వ గ్రామం నందు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కేశవులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రోపన్ చేతులు మీదుగా గెలిచిన టీమ్‌కు మెడల్స్ అండ్ విన్నింగ్ ప్రైజ్‌మని అందచేశారన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం క్యాలెండర్లు డైరీలు ఆవిష్కరణ జరిగింది. స్థానిక కార్యాలయంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను యూనియన్ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అదేవిధంగా అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ల ను సైతం ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్, జిల్లా అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మునస్వామి, ఏఆర్.కుమార్ , ప్రధాన కార్యదర్శి రామయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ బాబు రెడ్డి, చిత్తూర్ అర్బన్ యూనిట్ అధ్యక్షురాలు దేవకి లతో పాటు అఖిల గాండ్ల తెలుగులో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏఆర్.కుమార్, ఉపాధ్యక్షులు శ్రీధర్ బాబు, శ్రీహరి, సభ్యులు ఆనంద్, పళణి తదితరులున్నారు.

# రామచంద్రకట్టపైకి వేంచేసిన శ్రీ గోవిందరాజస్వామి

### - నేటి నుండి 12వ తేదీ వరకు శ్రీ ఆండాళ్ నీరాటోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి తిరుపతి ఆలయంలో జనవరి 6 నుండి 12వ తేదీ వరకు జరుగనున్న శ్రీ ఆండాళ్ నీరాటోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ గోవిందరాజస్వామివారు రామచంద్రకట్టపైకి వేంచేపు చేశారు. ఆండాళ్ అమ్మవారి నీరాటోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు స్వామివారు ముందుగా ఊరేగింపుగా వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు ఈ కార్యక్రమం జరిగింది. జనవరి 6 నుండి 12వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 5.30 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారు ఊరేగింపుగా బయల్దేరి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయ మాడ వీధులు, చిన్నబజారు వీధి, శ్రీకోదండరామాలయం మాడ వీధుల గుండా రామచంద్ర కట్టపై గల నీరాడ మండపానికి చేరుకుంటారు. అక్కడ అమ్మవారికి అభిషేకం, ఆస్థానం చేపడతారు. ఆండాళ్ అమ్మవారు స్వామివారి కోసం చేసిన తపస్సుకు ప్రతీకగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం వరకు అమ్మవారు అక్కడే ఉండి భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం శ్రీ ఆండాళ్ అమ్మవారు శ్రీ కోదండరామాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఊరేగింపుగా తిరిగి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి చేరుకుంటారు. ఈ విధంగా ఏడు రోజుల పాటు ఈ ఉత్సవం సాగుతుంది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు పంపిణీ

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన వీల్ చైర్లు, వినికిడి యంత్రాలను, సంక కర్రలను పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి చల్లా రామచంద్రా రెడ్డి ఆదివారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి దాది శ్రీను, మండల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు ఇర్షాద్ లు మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వం ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. వివాహాలు చేసుకునే దివ్యాంగులకు రూ.1.50 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలన్నారు. అలాగే దివ్యాంగులను వివాహం చేసుకునే వారికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం మంజూరు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం దివ్యాంగులకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. 2016లో అమలు చేసిన దివ్యాంగుల చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని కోరారు. అనంతరం దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని చల్లా రామచంద్రా రెడ్డి హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు అందించే సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన పథకాలు మళ్ళీ అమలు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, దివ్యాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మదలీ, కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రెహమాన్, దిలీప్, వాసు బావాజాన్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలు మారిన నాయకులు పదవులకు రాజీనామా చేయాలి



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పార్టీలు మారిన వైఎస్ఆర్సీపీ నాయకులు వారి పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం రొంపిచెర్లలో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో కొనసాగడం మంచిది కాదన్నారు. పార్టీ మారిన నాయకులు పదవులు కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే పదవులకు రాజీనామా చేసి ఇతర పార్టీలలోనే కొనసాగ వచ్చన్నారు. తల్లి లాంటి పార్టీని వెన్నుపోటు పొడిచిన నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండే కార్యకర్తలకు వైఎస్ఆర్సీపీ లో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు వెంకట మిథున్ రెడ్డి కార్యకర్తలకు ఎలాంటి కష్టాలు వచ్చినా అండగా ఉన్నారని భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను విస్మరించే పార్టీలను ప్రజలు ఆదరించరని అన్నారు. మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు గాలేటి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## చౌడేపల్లివాసికి ఉత్తమ రైతు అవార్డు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మలేషియా దేశంలో కౌలాలంపూర్ లోని మలేషియా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు భాగంగా పలువురు చిత్తూరు జిల్లా వాసులను ఘనంగా సత్కరించారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే రైతే ప్రధాన కారణమని కనుక మనం రైతులను సత్కరించుకోవడం చాలా ఆనందదాయకమని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా వారు ఈ ఏడు చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి కు చెందిన బయోలిక్కర్స్ సృష్టికర్త అధినేత డాక్టర్ బి.ఎస్ అమర్నాథ్ డాక్టర్ మురళీధర్ చౌడేపల్లి కి చెందిన రైతు శ్రీరామ్ గోపాలకు ఘనంగా సత్కరించారు. ఈ ఉత్సవాలలో మలేషియాలో నివసిస్తున్న మలేషియా ఆంధ్ర అసోసియేషన్ వారు అచ్చ తెలుగు కట్టుబట్టలతో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎలమంచి జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మలేషియా ఇండియన్ హై కమిషన్ ఛాన్సలర్ అమృత దాస్‌లు పాల్గొన్నారు, కౌలాలంపూర్‌లో నివసిస్తున్న మలేషియా ఆంధ్ర అసోసియేషన్ అధ్యక్షుడు బోలిశెట్టి శ్రీరామ్ ఉపాధ్యక్షుడు శ్రీరామ్ జగదీష్ రాయల్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు బాలాజీకి బిసి సంఘర్షణ సమితిఘన సన్మానం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** బీసీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో ఆదివారం రచయిత, కవి అయిన పెద్దపంజాణి ఎంపీడీవో పలమనేరు బాలాజీని ఘనంగా సన్మానించి, పురస్కారాన్ని అందించారు. పలు సామాజిక అంశాలతో తన రచనలను కొనసాగించి బహుజన సాధికారతకు కృషి చేసిన రచయిత మరియు కవి పెద్దపంజాణి ఎంపీడీవో అయిన పలమనేరు బాలాజీని నిర్వాహకులు ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందించారు.

## రాష్ట్ర ప్రజా చైతన్య విభాగం అధ్యక్షుడుగా ఉలగనాధన్ గణపతి

**వి.కోట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజా చైతన్య విభాగాలకు రాష్ట్ర అధ్యక్షు లుగా ఉలగనాథన్ గణపతి ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను అధ్యక్షులు అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8 విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా ప్రజా చైతన్య విభాగానికి ఉలగనాథన్ గణపతిను నియమిస్తూ నియామక పత్రాలను ఆయన అందజేశారు. అలాగే మీడియా అండ్ జర్నలిజం రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎన్ శ్రీనివాసులు, సమాచార హక్కు చట్టం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా సి వినోద్ కుమార్ అలాగే ఆ యా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు . వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆయన ధ్రువీకరించారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 205/2021 న రిజిస్ట్రేషన్ కాబడిందని, అలాగే నీతి ఆయోగ్‌లో నమోదు కాబడిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాసంకల్ప వేదిక అందులోని విభాగాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని సూచించారు. అనంతరం కార్యవర్గ కమిటీ సభ్యులకు, నియోజకవర్గ సభ్యులకు నియామక ఉత్తర్వులను ఆయన సభాముఖంగా అందజేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేద వికలాంగులకు నిత్యావసరాలు పంపిణీ




**గూడూరు, మేజర్‌న్యూస్:** కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆద్వర్యంలో ఇన్నర్ వీల్, ఆంధ్రమహిళా మండలి దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం 37మంది పేద వికలాంగులకు నిత్యా వసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికీ దాతలుగా కొండారెడ్డి సౌజన్య వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రోహిణమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంకా ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన ,ఇన్నర్ వీల్ క్లబ్ కార్యదర్శి అనితా సభ్యులు లక్ష్మి ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

## ఏపీఎస్ఆర్టీసీ సూపర్‌వైజర్ పదవీ విరమణ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి తాండాయం సత్యనారాయణ ట్రాఫిక్ సూపర్వైజర్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ దంపతులను ఘనంగా గజమాలతో సత్కరించి స్వామి మీ అమ్మ వాళ్ళ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆవుల ప్రభాకర్, పసుపులేటి శ్రీనివాసకుమార్, అవుల ప్రభాకర్. ఆచారి, ఆచారి, కేసీ రెడ్డి, బీఎస్ఆర్ కుమార్,పి ఎస్ ప్రసాద్,టిఎల్ మూర్తి, కుప్పయ్య, సూరిబాబు, కుమార్, కుమార్, రామకృష్ణ, ప్రసాద్, శరవణ, కృష్ణ, మన్యం, ఏసీ రాయలు, జి ఆర్ రెడ్డి, గంగాధరం, సునీల్, రోశయ్య, ప్రకాష్, రమేష్ డిపో ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా వైకాపా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా బి. జయకుమార్ రెడ్డి నియామకం





**తడ, మేజర్ న్యూస్:** వైయస్ఆర్సీపీ పార్టీలో కొలువుల జాతర ప్రారంభమైంది. వైసీపీలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ అధిష్టానం వారి ప్రతిభను గుర్తించి పదవులు ఇస్తున్నారు. అందులో భాగంగా తడ మండలం, బోడి లింగాలపాడు గ్రామానికి చెందిన వైసిపి విధేయుడు బి జయకుమార్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆశీస్సులతో జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా జయ కుమార్ రెడ్డిని నియమించారు దీంతో తడ మండలంలో వైఎస్ఆర్సిపి శ్రేణులు ఉత్సాహంతో ఉప్పొంగిపోయారు. పార్టీ కోసం కష్టపడిన నాయకులను జగన్మోహన్ రెడ్డి ఎప్పటికీ మర్చిపోరని మరోసారి నిరూపించుకున్నారని పార్టీ కార్యకర్తలను జోష్ నింపారని పార్టీ నాయకులు కార్యకర్తలు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. జయకుమార్‌రెడ్డిని జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులుగా గుర్తించిన కాకాని గోవర్ధన్ రెడ్డినీ, కిలివేటి సంజీవయ్యను, అల్లూరు అనిల్ రెడ్డిలను ఆయన పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.

## తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వేనాటి ప్రవీణ్ రెడ్డి



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తడ మండలం మాంభట్టు గ్రామానికి చెందిన యువకుడు విద్యావంతుడు ప్రముఖ కాంట్రాక్టర్ వేనాటి ప్రవీణ్ రెడ్డి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనను చూసి సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. విజయశ్రీ ఆధ్వర్యంలో ఆదివారం తమ సహచరులతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు అనంతరం పార్టీ ఆదేశాలతో తెలుగు దేశం పార్టీ శాశ్వత సభుత్వం ఒక లక్ష రూపాయల తో తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే మండలంలోని తమ వర్గంలో ఉన్న ఎంపి.టి.సి.ల ను అదే విధంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీలో ఉన్న కొంత మంది కాన్సిలర్లు ను 500 మంది కార్యకర్తులతో చేర బోతున్నట్లు తెలిపారు. ప్రవీణ్ రెడ్డి చేరికతో శాశ్వత సభ్య తం సంఖ్య నాలుగు చేరింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ జిల్లా నాయకుడు తిరుమూరు సుదాకర్ రెడ్డి, ఎ .జి . కిషోర్, నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## విజయవాడ హైందవ శంఖారావం బహిరంగ సభలో బిజెపి నేతలు

**- బిజెపి నేత కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో గన్నవరం కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ మైదానంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం బహిరంగ సభలో శ్రీకాళహస్తి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాలని, దేవాలయాలు పవిత్రతను కాపాడాలని, ఎండోమెంటు దేవాలయాలపై ప్రభుత్వాలు ఆధిపత్యాన్ని విడనాడాలని, అన్యాక్రాంతమైన దేవాలయాలు ఆస్తులను కాపాడుకోవాలని వక్తలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల పార్టీ అధ్యక్షులు వేదం కృష్ణయ్య, రాఘవనాయుడుకుప్పం హరీష్ రెడ్డి, బాగీర్తి వెంకటేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కునాటి నాగరాజు, సొట్ట సుకుమార్, ఇమ్మిడిశెట్టి మోహన్, వి. ఈశ్వరయ్య, కోట వెంకటేష్, శ్రీపురం సుధాకర్, వేలూరు శేఖర్, పెద్దపాలెం రవి అచ్చారి, సజ్జ హరీష్, తానికొండ్ల భరత్ కుమార్ నాయుడు, పుచ్చకాయలు రమేష్ యాదవ్, కాశీ రాజనాల, కె. కృష్ణా రెడ్డి, ఎన్. గోపి, అముదాల మునిరాజ, వి. చంద్రయ్య, సిద్ధూ, నాని, గిరిధర్ సాయి, చైతన్య, దట్టం వంశీ, దట్టం బాలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా గొబ్బెమ్మ గ్రామ ఉత్సవం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధను ర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాలు పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి. దీప దూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గొబ్బెమ్మ నగరోత్సవాన్ని కనులపండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్. ఆలయ అధికారులు. సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పుణ్యాత్ములే సేవలు చేస్తారు.. అలాంటి పుణ్యాత్ములే హెల్పింగ్ హాండ్ సభ్యులు

**- జనసేన పార్టీ ఇంచార్జ్ నగరం వినూత**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ సంస్థ 157 నెల సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నగరం వినూత. నాయకులు కోట చంద్రబాబు, ఆ పార్టీకి సంబంధించిన పట్టణ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక ప్రతిభావంతులకు. పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మునీర్ భాష



అతిధులకు ఘనంగా సత్కరించి తమ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగరం వినూత మాట్లాడుతూ గత 157 నెలలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హాండ్స్ సంస్థకు మేము. మా పార్టీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ యొక్క ముఖ్య ఉద్దేశం మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకోబోతున్నాడు. వారిని స్ఫూర్తిగా మేము కూడా ఇలాంటి సేవ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. ప్రతినెల ప్రత్యేక ప్రతిభావంతులకు, పేదలకు నిత్యసరకులు అందజేస్తున్న హెల్పింగ్ సెంటర్ సేవలను కొనియాడారు ,ఎవరు ఎటువంటి సేవ చేసినా పేదరికం నిర్మూలించడమే ముఖ్య లక్షణంగా సేవలు కొనసాగించాలని, పేదలను ఆదుకునే విధంగా దాతలు ముందుకు వచ్చి ప్రతి ఒక్కరు వారి వంతు సేవగా పేదలకు ప్రత్యేక ప్రతిభవంతులకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, సభ్యులు గరికపాటి రమేష్ బాబు, బాబా ఫరీద్, పుణ్యం ఢిల్లీ కుమార్, హెల్పింగ్ హాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ 2025 నూతన సంవత్సర డైరీని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి.గురు రాజారావు ఆదివారం ఆయన చేతులు మీదుగా ఆవిష్కరించారు. నూతనడైరీలో పెన్షనర్లకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు పెన్షన్ రూల్స్ తేదీలు, తిథి, వారం, పండుగలు ముద్రించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు జూలై2018 నుండి జూలై 2023 వరకు చెల్లించాల్సిన డి.ఆర్ బకాయిలు, ఏప్రిల్ 2020 నుండి డిసెంబర్ 2021 వరకు చెల్లించాల్సిన పి.ఆర్.సి బకాయిలు దాదాపు 22 వేల కోట్ల రూపాయలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ఉత్తర్వులు సవరించి 70 సం" రాలు పూర్తి చేసిన వారికి 10 శాతం, 75 సం," రాలు పూర్తి అయిన వారికి 15 శాతం చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వానికి చరమగీతం పాడి కొత్త ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన లక్షలాదిమంది ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు . ఈకార్యక్రమంలో సంఘ నాయకులు గౌస్,ఆర్ముగం, పి.వి.సుబ్రహ్మణ్యం, ఆంజప్ప, గురుస్వామి నాయుడు, మాలతి, నాగభూషణం, మస్తాని,భద్రమ్మ, అక్బర్ బాషా, ఆదెమ్మ,కుప్పమ్మ, సులోచన, వెంకటేష్, బాలసుబ్రహ్మణ్యం, రెడ్డెప్ప, గుణశేఖర్, రాజు, మురళి చక్రపాణి శెట్టి, వేణుగోపాల్, ఉషాకుమారి తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పుంగనూరు నియోజకవర్గ నోబెల్ టీచర్స్ యూనియన్ ఇన్చార్జి బి.హరిప్రసాద్ అన్నారు. ఆయన ఆదివారం రొంపిచెర్ల లో స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు.



ఉద్యోగుల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని కూటమి నేతలు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి 7 నెలలు కావస్తున్న ఇంత వరకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. ఇంత వరకు పీఆర్సీ కమిటీ వేయలేదు అన్నారు. 3 డీఏ లను కూడా ఇంత వరకు మంజూరు చేయలేదని తెలిపారు. జీతాలు కూడా నెలలో మొదటి తేదీన ఇస్తామని చెప్పారని, ఇప్పుడు ఐదవ తేదీ అయినా ఇంత వరకు జీతాలు ఉద్యోగుల ఖాతాలో జమ చేయలేదని అన్నారు. కుటుంబ అవసరాలు, ఈఎంఐలు ఎలా కట్టాలని ప్రశ్నించారు. ఉద్యోగులు సకాలంలో జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా కనపడటం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# ముక్కోటి ఏకాదశికి ముమ్మర ఏర్పాట్లు..



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వరికుంటపాడులో నూతనంగా నిర్మించిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ శుక్రవారం తొలి ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని సంబంధించి అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లను ఏ విధంగా చేయాలి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే ఆలయానికి వచ్చినటువంటి భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వతనానికి భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుత్తి వెంకట రాజా, వరికూటి చిరంజీవి, కదిరి వెంకట మోహన్ రావు, బొద్దు శివారెడ్డి, మేడసాని వీరనారాయణ, బత్తల వెంకట లక్ష్మీనారాయణ, పోలుబోయిన మాలకొండ రాయుడు, ఉప్పు కొండయ్య, బొద్దు వెంకటేశ్వర్ రెడ్డి, మెంట రాఘవేంద్ర, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి.. దివ్యాంగురాలు ఆవేదన



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** కష్టపడి దాచుకున్న డబ్బులతో కొనుగోలు చేసిన పొలాన్ని మరొకరు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారని మండలంలోని వరిణి గ్రామ దళితవాడకు చెందిన దివ్యాంగురాలైన పాటూరు అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కథనం మేరకు 1995వ సంవత్సరంలో గ్రామానికి చెందిన సూరి రంగారావు వద్ద తనతండ్రి పాటూరు సుందరయ్య 90సెంట్లు వ్యవసాయ సాగు భూమిని కొనుగోలు చేయటం జరిగిందని తెలిపింది. అయితే మూడు సంవత్సరాల అనంతరం పొలాన్ని విక్రయించిన సూరి రంగారావు సోదరి అయిన సూరి రంగనాయకమ్మ ఈ పొలం తామదని మా సోదరుడు మీకు అమ్మలేదని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధుల మధ్యస్థం చేయడం జరిగిందని పేర్కొంది. అయితే ఆ సమయంలో ఆమె వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అప్పటినుంచి దాదాపు 30 సంవత్సరాలు పాటు తాము సాగు చేసుకుంటున్నామని పేర్కొంది. అయితే గత నాలుగు నెలల క్రితం ఈ పొలం తమదని కోర్టు తమకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని మండలంలోని రెవెన్యూ, పోలీసు శాఖ వారికి కోర్టు కాగితాలు చూపించి తమ పొలాన్ని అన్యాయంగా ఆక్రమించుకోవడం జరిగిందని వాపోయింది. సూరి రంగనాయకమ్మ అనే మహిళ వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోయినా ప్రస్తుతం ఆధారాలు ఉన్నాయని తమ పొలాన్ని ఆక్రమించుకొని సాగు చేసుకోవడం అన్యాయమని ఆమె వాపోయింది.

### కోర్టులు తప్పుదోవ పట్టించి..?

తన తండ్రి పాటూరు సుందరయ్యకు సూరి రంగారావు 1995లోనే భూమిని అమ్మినట్టు తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని అందుకు సంబంధించి అగ్రిమెంట్లు కూడా తమ వద్ద ఉన్నాయని బాధితురాలు అనిత తెలిపింది. అయితే ఈ విషయంలో ఉపాధ్యాయ వృత్తి చేస్తున్న సూరి రంగనాయకమ్మ తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టును తప్పుదోవ పట్టించినట్లు బాధితురాలు ఆరోపించారు. ఈ మేరకే కోర్టు ఆమెకి అనుకూలంగా తీర్పు ఇచ్చి ఉండవచ్చని దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆమె తెలిపింది. గత 30 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్న పొలంలో ఇప్పుడు సూర్య రంగనాయకమ్మ వచ్చి వరి నాట్లు వేయటం మందు పిచికారి చేయటం వంటి పనులు చేస్తుందని, ఈ విషయంలో రెవెన్యూ శాఖ పోలీసులు తమకు న్యాయం చేయాలని దివ్యాంగురాలైన బాధితురాలు కోరింది. 30 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటున్నప్పటికీ ఎప్పుడు రానటువంటి సూరి రంగనాయకమ్మ ఇప్పుడు తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని రావటం పై పలు అనుమానాలు ఉన్నాయని ఈ విషయాన్ని తెల్సుకునేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరుగుతుందని తెలిపింది. తమ పొలంలో సూరి రంగనాయకమ్మ అన్యాయంగా వరి నాట్లు వేయటం అలాగే మందులు పిచికారి చేయటం చేసిందని వాపోయారు. దీనిపై అధికారులు తమకు న్యాయం చేయాలని ఆమె కోరింది.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# పుష్పాలంకరణలో రంగనాథుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** రంగనాయకులపేట లోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం, నెల్లూరు నందు ఆదివారం పగల్ పత్తు ఉత్సవములలో భాగంగా సాయంత్రం 6వ ఉత్సవం అయిన విశేష పుష్పాలంకరణ సేవలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి వారు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంకు ఉభయదాత కీ.శే దుగ్గిశెట్టి సుబ్రహ్మణ్యం శెట్టి వారసులు డాక్టర్ ఎం.ప్రసన్న గుప్తా, దుర్గావరం వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ఆలయ ఈఓ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, దేవస్థాన సిబ్బంది వారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాకాణితో ప్రసన్న భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డితో ఆదివారం భేటీ అయ్యారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సూచనల మేరకు కోవూరు నియోజకవర్గంలో పార్టీ పదవులు పొందిన పలువురిని కాకాణికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలపై కాకాణి, ప్రసన్నలు చర్చలు జరిపి, జిల్లాలో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా, విజయపథంలో నడిపించేందుకు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సూచనలు ఎంతో దోహదపడుతున్నాయని తెలియజేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పలు దఫాలు శాసనసభ్యునిగా, మంత్రిగా పనిచేసిన అనుభవంతో, ఎంతో అమూల్యమైన ఆయన సూచనలు, సలహాలు తీసుకొని, జిల్లాలో తిరిగి నూటికి నూరు శాతం అన్ని శాసనసభ స్థానాలు, పార్లమెంట్ స్థానాలలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, విజయఢంకా మోగించడం ఖాయమని కాకాణి ధీమా వ్యక్తం చేశారు.

# ఘనంగా అచ్చమాంబ పొంగళ్ళు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసాలు ఉండి పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# వేణుగోపాలస్వామి అవతారంలో



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని మూలాపేటలో వెంచేసి యున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో పగల్ పత్తు ఉత్సవాల్లో భాగంగా 6వరోజు స్వామి వారు వేణుగోపాలస్వామి అవతారంలో ఆదివారం దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా తన్నీరు నరసింహ స్వామి వ్యవహరించారు. అనిదేవస్థానంలో కోలాటం నిర్వహించారని ధర్మకర్తల మండలి చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి సహాయక కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాస్ రావు తెలిపారు.

# మాజీ మంత్రిని కలిసిన విక్రమ్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి తో ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి భేటీ అయ్యారు. త్వరలో తాడేపల్లిలో జరిగే సమావేశంపై సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు సమాచారం.